జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం
మంగళవారం, 03 డిసెంబర్ 2024

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham



# స్కామ్‌ల డొంకలో సింగరేణి

**విజిలెన్స్ విచారణలో విస్తుపోయే నిజాలు**
**ఎలాంటి తనిఖీలూ లేకుండానే బిల్లుల చెల్లింపు**
**బొగ్గు ఓవర్ లోడింగ్ సహా 5 అంశాల్లో అవినీతి**
**రూ.11కోట్ల మేర అక్రమాలు జరిగినట్టు నిర్ధారణ!**
**బాధ్యుల వాంగ్మూలాలు నమోదు చేసిన విజిలెన్స్**
**సీల్డ్ కవర్‌లో కార్పొరేట్ కార్యాలయానికి నివేదిక**
**లోడర్ల ట్యాంపరింగ్లోనే 62 లక్షలు స్వాహా**

Singareni sources say that there are massive irregularities in soil removal work, especially in surface mines. There are allegations that some officials of the company have benefited financially by providing false calculations regarding soil removal and cooperating with contractors.

అనంచిన్ని వెంకటేశ్వరరావు
ప్రముఖ పరిశోధన పాత్రికేయులు, 'మీడియా టుడే'కు ప్రత్యేకం

శ్రీరాంపూర్ డీజిల్ కుంభ కోణం, బొగ్గు దారి మళ్లింపు, తాడిచెర్ల, నైనీ కోల్‌బ్లాక్ ఏండీఓ, ఎస్టీపీపీ 3వ యూనిట్, కోయం ఓపెన్ కాస్టు 3, సత్తుపల్లి సీహెచ్‌పీ స్కాంలు..తాజాగా లోడర్ల మీటర్ల ట్యాంపరింగ్... ఇలా సింగరేణిలో అనేక కుంభకోణాలు ఉన్నాయి. సింగరేణి భూపాలపల్లి ఏరియా పరిధిలో కుంభకోణాల డొంక కదిలింది! గడిచిన ఏడాది కాలంలో ఈ స్కాముల వల్ల సింగరేణికి దాదాపు రూ.11 కోట్ల మేర నష్టం వాటిల్లినట్టు విజిలెన్స్ విచారణలో ప్రాథమికంగా నిర్ధారణ అయ్యింది!! సింగరేణి భూపాలపల్లి ఏరియా పరిధిలో పలు అక్రమాలు జరుగుతున్నట్లు వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో.. సింగరేణి కార్పొరేట్ కార్యాలయం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. దీంతో రంగంలోకి దిగిన విజిలెన్స్ బృందం భూపాలపల్లి ఏరియాలో జరిగిన బొగ్గు లోడింగ్ స్కాం మొదలుకొని ఓవర్ లోడింగ్, ఓవర్ బర్డెనింగ్ (ఓసీపీలలో మట్టి తొలగింపు పనులు), వాహనాల టెండర్లు, నివాస క్వార్టర్ల కేటాయింపులు, ఉద్యోగుల నుంచి అక్రమ వసూళ్లు ఇలా ఒక్కో అవినీతి వ్యవహారంపై లోతుగా విచారించగా.. విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చినట్టు విశ్వసనీయంగా తెలిసింది. పదిరోజుల పాటు సాగిన విచారణ సంధర్భంగా విజిలెన్స్ అధికారులు క్షేత్రస్థాయిలో భాద్యుల నుంచి వాంగ్మూలాలను నమోదు చేసి సీల్డ్ కవర్లో కార్పొరేట్ కార్యాలయానికి నివేదించినట్టు సమాచారం. రామ గుండం, మంచిర్యాల మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాల్లోనూ ఈ తరహా వ్యవహారాలు భారీగా సాగుతున్నట్టు సింగరేణి వర్గాలు అనుమానిస్తున్నాయి. ముఖ్యంగా ఉపరితల గనుల్లో బొగ్గును లోడింగ్ చేసే ప్రైవేట్ కాంట్రాక్టర్లు వాహనాలకు అదనంగా డిజిటల్ మీటర్లను బిగించి ఆ రీడింగ్లను రికార్డుల్లో నమోదు చేయించడం ద్వారా సింగరేణికి కోట్లల్లో నష్టం చేకూర్చినట్లు విచారణలో తేలింది.

**భూపాలపల్లిలో విజిలెన్స్ బృందం చేసిన విచారణలో..:**

వాస్తవిక రికార్డుకు, ట్యాంపరింగ్ ద్వారా నమోదు చేసిన మీటర్ రీడింగ్లకు మధ్య 3 వేల గంటల వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. దీని విలువ రూ.62లక్షలు ఉంటుందని ప్రాథమికంగా నిర్ధారిం చారు. క్షేత్ర స్థాయిలో స్వయంగా పరిశీలించి పని గంటలను నమోదు చేయాల్సిన సింగరేణి సిబ్బంది. కాంట్రాక్టర్లు ఇచ్చే స్క్రీన్ షాట్ చిత్రాల ఆధారంగా మీటర్ల పనిగంటలను నమోదు చేసి కాంట్రాక్టర్కు దొడ్డిదారిన భారీగా లబ్ధి చేకూర్చినట్లు తేల్చారు. ఆ బిల్లులను ఉన్నతా ధికారులు ఎలాంటి అభ్యంతరాలూ వ్యక్తం చేయకుండా మంజూరు చేయడం చర్చనీయాంశంగా మారింది.

**ఏడాదిగా ఆరోపణలున్నా...**

లోడింగ్ యంత్రాల మీటర్ల ట్యాంపరింగ్ ఆరోపణలు గత ఏడాది కాలంగా వినిపిస్తున్నా. గతంలో ఇక్కడ పనిచేసిన ఓ అధికారి వాటిని ఉద్దేశపూర్వకంగానే తొక్కి పెట్టారన్న అరోపణలున్నాయి. కొంతమంది ఉద్యోగులు కార్పొరేట్ కార్యాలయానికి ఫిర్యాదు చేయడం వల్లే ఈ వ్యవహారం బట్టబయలైంది. ట్యాంపరింగ్ ఆరోపణలపై విజి లెన్స్ బృందం విచారణ జరుపుతున్న క్రమంలో దానికి అనుబంధంగా మరికొన్ని రకాల పనుల్లోనూ అవినీతి బయట పడినట్టు చెబు తున్నారు. ముఖ్యంగా ఉపరితల గనుల్లో మట్టి తొలగింపు పనుల్లో భారీగా అక్రమాలు జరుగుతున్నాయని సింగరేణి వర్గాలు అంటు న్నాయి. మట్టి తొలగింపునకు సంబంధించి తప్పుడు లెక్కలు చూపించి కాంట్రాక్టర్లకు సహకరించడం ద్వారా సంస్థకు చెందిన కొందరు అధికారులు ఆర్థికంగా భారీగా లబ్ధి పొందినట్లు ఆరోపణలు న్నాయి. దీనిపై కూడా విజిలెన్స్ లోతుగా దర్యాప్తు జరిపినట్టు తెలుస్తోంది.

## ఈసారైనా అసలు దోషులకు శిక్ష పడేనా.?

గతంలో కూడా ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పుడు సింగరేణి సంస్థాగత విజిలెన్స్ విభాగం దర్యాప్తు జరిపి నివేదిక అందించినా.. కార్పొరేట్ విభాగానికి చెందిన కొంతమంది పెద్దలు తూతూ మంత్రంగా వ్యవహరించినట్లు సమాచారం. అప్పట్లో వారు అసలు దోషు లను రక్షించి.. దిగువ స్థాయిలో ఉండే చిన్న ఉద్యోగులపై వేటు వేసి, వారిని బలిపశువులుగా మార్చారని సింగరేణి వర్గాల సమాచారం. కనీసం ఈసారైనా అసలు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## దిగ్భ్రాంతి సంఘటనలలో 'సినిమా'





కన్నడ సీరియల్ నటి శోభిత ఆత్మహత్య చేసుకుంది. ఆమె ఇంట్లో సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో "ఎవ్రీథింగ్ పర్ఫెక్ట్.. చావాలనుకుంటే యూ కెన్ డూ ఇట్" అని రాసి వుంది.

**మాదాపూర్ ఓయో రూమ్‌లో...:**

డ్రగ్స్ పార్టీ కలకలం రేపిన సంఘటనలో కొరియోగ్రాఫర్ కన్హా మహింతి పట్టుబడ్డారు. ఆయనతోపాటు ప్రముఖ ఆర్కిటెక్ట్ ప్రియాంక రెడ్డిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. ప్రియాంక రెడ్డి ఇచ్చిన పార్టీలో కన్హా మహంతి పాల్గొన్నట్లు తెలుస్తున్నది. అతడు ప్రముఖ టీవీ షోలలో కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. స్థానికంగా డ్రగ్స్ కొనుగోలు చేస్తే అనుమానం వస్తుందని కొరియర్స్ ద్వారా బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పించి పార్టీ చేసుకుంటున్నట్లు తెలుస్తున్నది. వారిపాటు ప్రియాంక స్నేహితురాలు, ఒడిశాకు చెందిన ఆర్కిటెక్ట్ షాకి, స్టాక్ ట్రేడర్ గంగాధర్ కూడా ఈ పార్టీ పాల్గొన్నారు.

## అటవీప్రాంతంలో ఆగొద్దు

శ్రీశైల మల్లన్న దర్శనం ప్రయాణాల్లో అక్కడి నల్లమల అటవీ ప్రాంతం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆ ప్రకృతి అందాలు చూస్తూ మీ వాహనాలను ఆపకండి. భోజనాల కోసం ఆ అటవీప్రాంతంలో ఆపితే రూ. 3,000లు జరిమానా పడుతుంది. ఇలా ఓ వాహనదారుడికి అటవీశాఖ విధించిన జరిమానా చూడండి.


CASH RECEIPT ORIGINAL
TELANGANA STATE FOREST DEPARTMENT
AMRABAD TIGER RESERVE
WILD LIFE (PROTECTION) ACT, 1972
PCCF (HOFF) TS, Hyderabad, Rc. No. 5353/2019/WL-1 Dated 15-02-2022
No 4428 Date 30/11/2024
Office of the
Station
DESCRIPTION | RS. | AMOUNT | PS.
AP20AE3456
9010854080
3000
Signature
Name
Designation

# టెస్ట్ క్రికెట్ వరల్డ్ కప్..

## ఫైనల్‌కు భారత్ చేరాలంటే!

(విష్ణు, 'మీడియా టుడే' క్రీడా విభాగం)

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసు రసవత్తరంగా మారింది.మరి టీమ్ ఇండియా ఫైనల్‌కు చేరడానికి సమీకరణాలు ఎలా ఉన్నాయంటే.. టాప్-2లో నిలిచి ఫైనల్‌లో ఆడటం కోసం ఐదు జట్లు (భారత్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక) పోటీపడుతున్నాయి. ప్రస్తుతం టీమ్ఇండియా (61.11) అగ్రస్థానంలో ఉంది. స్వదేశంలో జరుగుతున్న రెండు టెస్టుల సిరీస్ తొలి మ్యాచ్‌లో శ్రీలంకపై 233 తేడాతో విజయం సాధించిన సౌతాఫ్రికా (59.26) రెండో స్థానానికి దూసుకొచ్చింది. దీంతో ఆస్ట్రేలియా (57.69) మూడో స్థానానికి పడిపోయింది. న్యూజిలాండ్ (50.00), శ్రీలంక (50.00) తర్వాత స్థానాల్లో ఉన్నాయి. మూడు టెస్టుల సిరీస్ తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై ఇంగ్లాండ్ విజయం సాధించడంతో డబ్ల్యూటీసీ ఫైనల్ సమీకరణాలు మారాయి. ప్రస్తుతం టీమ్ ఇండియా ఫైనల్‌కు అర్హత సాధించాలంటే సమీకరణాలు ఇలా ఉన్నాయి.

**భారత్ 5-0, 4-1, 4-0, 3-0తో బోర్డర్-గావస్కర్ ట్రోఫీని కైవసం చేసుకుంటే..:**

ప్రస్తుతం జరుగుతున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీని, ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా నేరుగా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు భారత్ జట్టు అర్హత సాధిస్తుంది. పైన పేర్కొన్న సమీకరణాల ప్రకారం భారత్ సిరీస్‌ను కైవసం చేసుకుంటే ఆస్ట్రేలియా ఫైనల్ రేసు నుంచి నిష్క్రమిస్తుంది.

**భారత్ 3-1తో గెలిస్తే**

ఐదు మ్యాచ్‌ల బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్‌ని భారత్ 3-1తో కైవసం చేసుకున్నా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుతుంది. కానీ, సౌతాఫ్రికాతో జరిగే రెండో టెస్టులో శ్రీలంక విజయం సాధిస్తేనే ఇది సాధ్యమవుతుంది. ఒకవేళ సౌతాఫ్రికా, శ్రీలంకల మధ్య రెండో మ్యాచ్ డ్రా అయినా కూడా ఆసీస్‌పై భారత్ 3-1తో గెలిస్తే ఫైనల్‌కు చేరుతుంది.

**3-2తో ఆసీస్‌ను ఓడిస్తే**

ఆసీస్‌తో ఐదు టెస్టుల సిరీస్‌ను టీమ్ఇండియా 3-2తో గెలిచినా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు వెళ్లే అర్హత సాధిస్తుంది. కానీ, ఆస్ట్రేలియాతో జరిగే రెండు టెస్టుల సిరీస్‌లో శ్రీలంక కచ్చితంగా ఒక మ్యాచ్‌ను




డ్రా చేసుకుంటేనే భారత్ ఫైనల్‌కు చేరుతుంది. ఈ సిరీస్ జనవరి 29 నుంచి శ్రీలంక వేదికగా మొదలవనుంది.

**2-2తో డ్రా అయినా**

బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ 2-2తో డ్రా అయినా భారత్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ చేరడానికి అవకాశాలుంటాయి. కానీ, ఇలా జరగాలంటే ప్రస్తుతం శ్రీలంకతో జరుగుతున్న సిరీస్‌ను దక్షిణాఫ్రికా 2-0 తేడాతో కైవసం చేసుకోవాలి. అంతేకాకుండా ఆస్ట్రేలియాతో జరిగే 2 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను లంకేయులు కనీసం 1-0తో చేజిక్కించుకోవాలి. అప్పుడే బోర్డర్-గావస్కర్ ట్రోఫీని భారత్ 2-2తో డ్రా చేసుకున్నా ఫైనల్‌కు చేరుతుంది.

## ఖాకీ కుటుంబాల్లో కన్నీరు!




మహిళా కానిస్టేబుల్ నాగమణి సొంత సోదరుడి చేతిలో హత్యకు గురికాగా..ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రుద్రారపు హరీశ్ వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్నారు.

**నాగమణి హత్య:**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో మహిళా కానిస్టేబుల్ నాగమణి హత్యకు గురయ్యారు. రాయపోలు నుంచి ఎండ్లగూడ వెళ్లే రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది. నాగమణి హయత్‌నగర్ పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్నారు. గతంలో ఆమెకు వివాహం జరిగింది. పది నెలల క్రితం భర్తతో విడాకులు తీసుకున్నారు. నెల రోజుల క్రితం మరో వ్యక్తిని కులాంతర వివాహం చేసుకున్నారు. ఇది చూసి తట్టుకోలేని ఆమె సోదరుడు.. విధులకు వెళ్తుండగా నాగమణిని కారుతో ఢీకొట్టి వేట కొడవలితో దాడి చేసి హతమార్చాడు. వీరిద్దరి మధ్య భూ వివాదం ఉన్నట్లు తెలుస్తోంది.

**రుద్రారపు హరీశ్ ఆత్మహత్య:**

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రుద్రారపు హరీశ్ (29) సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. గోదావరి సమీపంలోని ఫెరియాడో రిసార్ట్ గదిలో సోమవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యక్తిగత కారణాలతో హరీశ్ ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.